నేటి నుంచి గిరిజన సంఘం జిల్లా మహాసభ

జీలుగుమిల్లి: మండల కేంద్రం జీలుగుమిల్లిలో ఈనెల 26వ తేదీ ఆదివారం నుంచి జరిగే గిరిజన జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఎపి గిరిజన సంఘం జిల్లా నాయకులు తెల్లం దుర్గారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిరోజు ప్రతినిధుల మహాసభ, 27వ తేదీన జీలుగుమిల్లి రైస్‌మిల్లు గ్రౌండ్‌లో బహిరంగసభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు సుమారు మూడు వేల మంది హాజరయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన చట్టాలను హరిస్తున్నాయని విమర్శించారు. జీలుగుమిల్లిలో గిరిజన భూములను కార్పొరేట్లకు దోచి పెట్టేందుకు తుపాకుల ఫ్యాక్టరీ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే గుట్టుచప్పుడు కాకుండా సర్వేలను నిర్వహిస్తున్నారని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తెల్లం రామకృష్ణ, సిఐటియు నేతలు మోడియం నాగమణి, ధర్మల రమేష్, సిరిబత్తుల సీతారామయ్య, గుజ్జు నాగేంద్ర, దావీదు, అప్పారావు, మల్లేష్ పాల్గొన్నారు.

విన్నపాలు ఏకరువు.. భరోసా కరువు..!

దెందులూరు నియోజకవర్గ సమస్యలపై ఎంఎల్ఎ విన్నపాలు
తన ప్రసంగంలో కనిపించని ప్రస్తావించని సిఎం జగన్
గతంలో ఇచ్చిన హామీ కొల్లేరు రీసర్వేపైనా మౌనమే
భారీగా తరలింపుతో మహిళలకు తీవ్ర ఇబ్బందులు
ఎంఎల్‌సి, ప్రజాసంఘాల నేతల నిర్బంధం
ప్రతిపక్షాలపై విమర్శలు లేకుండా సాగిన ప్రసంగంపై సర్వత్రా చర్చ
బటన్ నొక్కి మూడో విడత ఆసరా నిధులు విడుదల



మహిళలకు చెక్కు అందిస్తున్న సిఎం జగన్

సిఎంతో మహిళల సెల్ఫీ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి/దెందులూరు

దెందులూరు నియోజకవర్గంలోని దీర్ఘకాలిక సమస్యలపై ఎంఎల్ఎ అబ్బాయిచౌదరి చేసిన విన్నపాలపై ముఖ్యమంత్రి నుంచి ఎటువంటి భరోసా దొరకకపోవడంతో నియోజకవర్గ ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. డ్వాక్రా సంఘాలకు మూడో విడత ఆసరా నిధులు విడుదల కార్యక్రమం దెందులూరులో శనివారం అట్టహాసంగా సాగింది. డ్వాక్రా మహిళలను స్కూల్, ఆర్‌టిసి బస్సుల్లో పెద్దఎత్తున సభకు తరలించారు. ఉదయం 10.37 గంటలకు సిఎం జగన్ దెందులూరులో సభావేదిక సమీపంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. మంత్రులు, అధికారులు పెద్దఎత్తున సిఎంకు ఘనస్వాగతం పలికారు. అక్కడ నుంచి సభాస్థలికి చేరుకున్న జగన్ అక్కడ వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి మహిళలతో మాట్లాడారు. అనంతరం సభా వేదికపైకి చేరుకుని వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతిప్రజల్వన చేశారు. తొలుత జిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ మాట్లాడుతూ మూడో విడత ఆసరా నిధుల విడుదలకు సంబంధించి వివరాలను తెలిపారు. సామాన్యుని అభివృద్ధి లక్ష్యంగా, మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. సిఎం వచ్చిన ప్రతిసారీ జిల్లాలో వర్షాలు పుష్కలంగా పడుతున్నాయని వ్యాఖ్యానించారు.

సిఎం దృష్టికి నియోజకవర్గ సమస్యలు

దెందులూరు ఎంఎల్ఎ అబ్బాయిచౌదరి మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించి శంకుస్థాపన చేసిన పనులతోపాటు దీర్ఘకాలం వెంటాడుతున్న పలు సమస్యలను సిఎం ముందు ప్రస్తావించారు. ఎస్‌సి, బిసి ఏరియాలో 25 కిలోమీటర్ల మేర రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ దెబ్బతిన్నాయని, వాటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎస్‌సి ఏరియాలో శ్మశాన వాటికలను నాడు-నేడులో అభివృద్ధి చేయాలని తెలిపారు. నియోజకవర్గంలోని వీరంపాలెం, పాత కొత్తముప్పరు వంతెనల నిర్మాణం చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలో పామాయిల్, కోకో, ఆక్వా వంటి పంటలు పండుతున్నాయని ఎపిఐఐసి ల్యాండ్ అందుబాటులో ఉందని, ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటు చేయాలని, పెదవేగిలో ప్రస్తుతమున్న పామాయిల్ ఫ్యాక్టరీ పాతబడిందని, కొత్తది నిర్మించాలని కోరారు. గుడివాకలంక, కొవ్వలి, పెదవేగిలో జూనియర్ కాలేజీలు, దెందులూరులో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని అడిగారు. ఏలూరు కెనాల్ ఆధునికీకరిస్తే నియోజకవర్గ రైతులకు ఉపయోగపడుతుందని తెలిపారు. పోణంగి పుంతకు సంబంధించి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని, కొల్లేరు భూములకు సంబంధించి రీసర్వే చేయాలని విన్నవించారు. సత్యవోలు, కన్నాపురం, కొవ్వలిలో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయాలని కోరారు. పత్తికోళ్లలంకలో ప్రశాంత వాతావరణం నెలకొన్నట్లు వచ్చే ఎన్నికల్లో దెందులూరులో వైసిపి జెండా ఎగురవేస్తామని ఎంఎల్ఎ తన ప్రసంగంలో ప్రకటించారు. ఎంఎల్ఎ ప్రస్తావించిన ఏ ఒక్క అంశం, విన్నపంపై సిఎం తన ప్రసంగంలో స్పందించలేదు. దీంతో సభకు విచ్చేసిన దెందులూరు నియోజకవర్గ ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారు. 2002 మే నెలలో గణపవరం సభలో కొల్లేరు రీసర్వే చేయిస్తానని సిఎం హామీ ఇచ్చారు. అదే విషయాన్ని దెందులూరు ఎంఎల్ఎ మరోసారి ప్రస్తావించినా సిఎం నుంచి స్పందన లేకపోవడం కొల్లేరు ప్రజలు తీవ్ర నిరాశపర్చింది.

సిఎం ప్రసంగం 27 నిముషాలే

12.05 గంటలకు ప్రారంభమైన సిఎం జగన్ ప్రసంగం 12.32 గంటలకు ముగిసింది. కేవలం 27 నిముషాలు మాత్రమే ఆయన మాట్లాడారు. ప్రతి సభలోనూ టిడిపి, జనసేనపై తీవ్ర విమర్శలు గుప్పించే సిఎం జగన్ దెందులూరు సభలో మాత్రం ఎటువంటి రాజకీయ విమర్శలూ చేయకుండానే ముగించేశారు. రెండు రోజుల క్రితం జరిగిన ఎంఎల్‌సి ఎన్నికలపై సిఎం మాట్లాడతారని అంతా భావించారు. అటువంటి ప్రస్తావనే ఏమీ లేకుండానే సభ ముగిసింది. ఈ కార్యక్రమంలో మంత్రులు తానేటి వనిత, కొట్టు సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, బి.ముత్యాలనాయుడు, రోజా, పినిపె విశ్వరూప్, ఎంపీ కోటగిరి శ్రీధర్, పలువురు ఎంఎల్ఎలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నిర్బంధాలు

సిఎం పర్యటన నేపథ్యంలో అరెస్టులు, నిర్బంధాలు కొనసాగాయి. ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జీకి సిఎం పర్యటనకు అధికారులు ఆహ్వానం సైతం పలికారు. ప్రొటోకాల్ జాబితాలో ఆయన పేరు కూడా ఉంది. అయితే సిఎం పర్యటనకు ఆయన వెళ్లకుండా ఇంటి ముందు పోలీసులు పహారా కాసి గృహ నిర్బంధం చేసిన పరిస్థితి నెలకొంది. ఏపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్‌ను ఆఫీసులో నిర్బంధించగా జిల్లా అధ్యక్షులు నరసింహారావును నూజివీడు పోలీస్ స్టేషన్ తరలించి నిర్బంధించారు. సిఐటియు నిడమర్రు మండల నాయకులు రమణను పోలీసులు నిర్బంధించారు. సభాస్థలి సామర్థ్యానికన్నా అత్యధికంగా మహిళలను తరలించడంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

దెందులూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

దెందులూరు నియోజకవర్గానికి సంబంధించి రూ.200 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. పెదవేగి మండలంలో రూ.68.85 కోట్లతో నిర్మించనున్న జగన్నాధపురం ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. పెదవేగి మండలంలో 42 గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.61.60 కోట్లతో నిర్మించనున్న సిడబ్ల్యుఎస్ స్కీముకు శంకుస్థాపన చేశారు. ముసునూరు మండలం బలివే వద్ద రూ.18.33 కోట్లతో నిర్మించనున్న డబుల్‌లైన్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. దెందులూరు మండలం విజయరాయి గ్రామంలో రూ.రెండు కోట్లతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. దెందులూరులో రూ.2.78 కోట్లతో నిర్మించిన 30 పడకల సామాజిక ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభించారు. దెందులూరు నియోజకవర్గంలో బిటి రహదారుల పున:నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

సిఎం పర్యటన నేపథ్యంలో నేతల గృహ నిర్బంధం

ప్రజాశక్తి - ఏలూరు

సిఎం జగన్ దెందులూరు పర్యటన సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఏలూరు పవర్‌పేటలోని అన్నే భవనంలో ఆయన్ను నిర్బంధించారు. రైతుసంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహను అరెస్టు చేసి నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే, చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతులను చింతలపూడి, కొయ్యలగూడెం మండలాల్లో హౌస్ అరెస్టు చేసి ఇబ్బందులకు గురిచేశారు. సిఎం పర్యటన సందర్భంగా అక్రమ అరెస్టులు పట్ల రైతు సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు.

నూజివీడు రూరల్ : సిఎం జగన్ జిల్లా పర్యటన నేపథ్యంలో రైతు సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహను గొల్లపల్లిలోని ఆయన నివాసం వద్ద నూజివీడు రూరల్ పోలీసులు శుక్రవారం రాత్రి నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్టు చేశారు. అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

కె.శ్రీనివాస్‌ను నిర్బంధించిన పోలీసులు

నిరంకుశత్వంగా నిర్బంధాలు : ఎంఎల్‌సి సాబ్జీ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

సిఎం జగన్ దెందులూరు పర్యటనలో భాగంగా ప్రోటోకాల్‌లో ప్రజాప్రతినిధిగా ఆహ్వానం పలికి ముందస్తు అరెస్టు చేయడం, నిరంకుశ పాలనకు నిదర్శనమని ఎంఎల్‌సి షేక్ సాబ్జీ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభలో ప్రోటోకాల్ ప్రకారం 58 మందికి ఆహ్వానం పలకగా, ఆహ్వాన కమిటీ తనపేరును 19వ వరుస నెంబరులో ముద్రించారన్నారు. సభకు హాజరవ్వాలనుకుంటున్న దశలో ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. సభకు ముందు తాము ఆందోళనలకు ఎలాంటి పిలుపునివ్వలేదని, ఉద్యమానికి ఏర్పాట్లు చేయలేదన్నారు. అయినా ముందస్తు అరెస్టులు చేయడం నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి ఇచ్చేందుకు వినతిపత్రాలు సిద్ధం చేశామని చెప్పారు. ఈ నేపథ్యంలో ముందస్తు అరెస్టులు చేశారని విమర్శించారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ముందస్తు అరెస్టులు చేసి కాలం వెళ్లదీయాలని చూడటం ముఖ్యమంత్రి అవివేకానికి నిదర్శనమన్నారు. గౌరవించాల్సిన చోట అవమానించడం ప్రస్తుత ప్రభుత్వానికి చెల్లిందన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పింఛను అమలు చేస్తామన్న హామీని ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పిఆర్‌సి బకాయిలు రూ.ఐదు వేల కోట్లు విడుదల చేయాలని, డిఎ బకాయిలు రూ.నాలుగు వేల కోట్లు ఇవ్వాలని, సర్వ శిక్షా అభియాన్‌లో 14 విభాగాల్లో పనిచేస్తున్న 25 వేల మంది ఉద్యోగులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలోని 50 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిలో 30 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలన్నారు. కోవిడ్‌లో మృతిచెందిన ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. జిఒ1ని రద్దు చేయాలని, అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కాపు సంఘం కైకలూరు నియోజకవర్గ అధ్యక్షులుగా నారాయణ

ప్రజాశక్తి - ముదినేపల్లి

కైకలూరు నియోజకవర్గ కాపు సంఘం అధ్యక్షులుగా మండలంలోని ప్రొద్దువాకు గ్రామానికి చెందిన ఎన్.నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో కాపు సంఘం ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు పిచ్చియ్యనాయుడు నియమాకపత్రం అందచేశారు. అలాగే ముదినేపల్లి మండల కాపు సంఘం అధ్యక్షులుగా ఎస్.వెంకటేశ్వరరావు, కలిదిండి మండల అధ్యక్షులుగా మారుబోయిన రామాంజనేయులు, కైకలూరు మండల అధ్యక్షులుగా బండి శ్రీనివాసరావు, ముదినేపల్లి మండల కార్యదర్శిగా రంగిశెట్టి గోవర్ధన్‌రావు, ముదినేపల్లి మండల జాయింట్ సెక్రటరీగా యానాల శేషగిరిరావు నియమితులయ్యారు. వీరందరిని పిచ్చియ్యనాయుడు అభినందించారు.


నారాయణను అభినందిస్తున్న పిచ్చియ్యనాయుడు

సిఎం జిల్లాకు వస్తే ప్రజల గొంతు నొక్కేస్తారా

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - ఏలూరు

సిఎం జగన్ దెందులూరు మండలానికి వచ్చిన సందర్భంగా ప్రజలను, ప్రతిపక్షాలను, ముఖ్యంగా సిపిఎం నాయకులను గృహ నిర్బంధం వంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడటాన్ని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రికి తమ సమస్యలు చెప్పుకునే పరిస్థితి లేకుండా గొంతు నొక్కేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో పరిష్కారం కావాల్సిన సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అనేకం ఉన్నాయన్నారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేలే వినతిపత్రాలు, అర్జీలు ఇచ్చేందుకు కూడా అనుమతి ఇవ్వకపోగా అసలు ఇంటి నుండే బయటకు రాకుండా పోలీసులను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వం దౌర్జన్యం చేయడం తగదన్నారు. దెందులూరు మండలం దోసపాడులో దళితులు, పేద ప్రజలు తమ భూముల కోసం పోరాడుతున్నారని, సిపిఎం ప్రజల పక్షంగా ఉండి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుందని దోసపాడు ప్రజలను, సిపిఎం నాయకులు కె.శ్రీనివాస్ (ఏలూరు), ఎన్.రమణరావు(నిడమర్రు), ఎన్.నరసింహ(నూజివీడు) ఇతర నాయకులను బయటకు రాకుండా నిర్బంధించడం అప్రజాస్వామికమన్నారు. ఎంఎల్‌సి సాబ్జీని కూడా హౌస్ అరెస్టు చేసి నిర్బంధించడం అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగా భయపడుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు. సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణను గృహ నిర్బంధం చేయాలని పోలీసులు పార్టీ కార్యాలయం, అన్నే భవనం వద్ద నిఘా వేయడంతో పాటు ఆఫీసు సిబ్బందిని సమాచారం కోసం వేధించడం తగదన్నారు. ముఖ్యమంత్రి తాను చేసేదంతా మంచి అని, తనకు ఎవ్వరూ ఎదురుచెప్పకూడదని, అసలు ప్రశ్నించకూడదని, తన పరిపాలనలో ప్రజలందరికీ మంచి జరుగుతుందని, ప్రజల సమస్యలు పూర్తిగా పరిష్కరించేశామని భావించడం తగదన్నారు. ఇదే వైఖరి కొనసాగితే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు తగిన గుణపాఠం చెబుతారన్నారు. నిర్బంధాలు, అరెస్టులు, కేసులతో ప్రజాఉద్యమాలు, ఆందోళనలు, నిరసనలు ఆపలేరన్నారు.

చలో ఢిల్లీ జయప్రదానికి పిలుపు

భీమడోలు: వచ్చేనెల ఐదో తేదీన జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు కోరారు. పాతూరులోని సివిల్ సప్లయిస్ గోదాముల వద్ద హమాలీలతో కలిసి ఆయన కార్యక్రమ గోడపత్రికలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి నాలుగు రోజులు పాటు 27 మండలాల్లో ప్రచారయాత్ర చేపట్టనున్నామన్నారు. ఈ నెల 27వ తేదీన దెందులూరు నుంచి ప్రారంభమయ్యే ప్రచార యాత్ర భీమడోలు, ఉంగుటూరు మండలాల్లో పర్యటిస్తుందన్నారు. ఈ యాత్రకు దళ నాయకులుగా డిఎన్‌విడి.ప్రసాద్, కె.శ్రీనివాస్, పి.రామకృష్ణ వ్యవహరిస్తారని లింగరాజు తెలిపారు.

నిడమర్రు : చలో ఢిల్లీని విజయవంతం చేయాలని కోరుతూ అడవికొలనులో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కోన శ్రీనివాసరావు, గవర సత్యనారాయణ, కంచం వరప్రసాద్, లావేటి చంద్రరావు, ఎం.ప్రభాకర్‌రావు, శేషగిరి పాల్గొన్నారు.

పెద్దింట్లమ్మ సన్నిధిలో ఎంఎల్‌సి జయమంగళ

కైకలూరు: కొల్లేరు పెద్దింట్లమ్మ వారి ఆశీసుల వల్లే తనకు ఇంతటి అవకాశం వచ్చిందని ఎంఎల్‌సి జయమంగళ వెంకటరమణ అన్నారు. శనివారం ఆయన పందిరిపల్లిగూడెం శివారు కొల్లేటికోట పెద్దింట్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనవెంట నాయకులు సయ్యపరాజు గుర్రాజు, సర్పంచి బలే వెంకటరమణ, ఎంపిటిసి బలే నరేష్, శృంగవరప్పాడు సర్పంచి ఘంటసాల భాగ్యలక్ష్మి జగన్నాధం, ఎంపిటిసి ఘంటసాల నాగమణి, గుమ్మళ్లపాడు సర్పంచి సైదు వెంకటేశ్వరరావు, గంగయ్య, జల్లూరి వెంకన్న, కొల్లేరు గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

బోయ, వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే అసెంబ్లీ తీర్మానం వెనక్కి తీసుకోవాలి

సిఎం జగన్ దిష్టిబొమ్మల దహనం

ప్రజాశక్తి- వేలేరుపాడు

బోయ, వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు అసెంబ్లీలో చేసిన తీర్మానం వెనక్కి తీసుకోవాలని ఎపి గిరిజన సంఘం మండల కమిటీ డిమాండ్ చేసింది. వేలేరుపాడులోని అంబేద్కర్ సెంటర్‌లో శనివారం సిఎం జగన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి ధర్మల రమేష్ మాట్లాడుతూ రాయలసీమలో బిసి-ఎ జాబితాలో ఉన్న బోయ, వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చుతూ వైసిపి ప్రభుత్వం తీర్మానం చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన గిరిజనేతరులకు ఎస్‌టి రిజర్వేషన్ కల్పించడంతో నిజమైన ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన గిరిజనుల భూములు అన్యాక్రాంతమవుతాయని విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాల్లో ఘర్షణలు పెరుగుతాయన్నారు. రాజకీయ పదవులు కోల్పోతారని రాజకీయ, అధికార పెత్తనం పెరిగి గిరిజనులు తమ ప్రాంతాల్లో నిరాశ్రయులుగా మారుతారన్నారు. అర్హతలేని గిరిజనేతరులను ఎస్‌టి జాబితాలో చేర్పించి ఏజెన్సీ ప్రాంతాన్ని ఆక్రమించి మైనింగ్, తదితర వనరులు దోచుకోవాలనే కుట్ర చేస్తున్నారన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మడివి దుర్గారావు మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం అప్పటి చంద్రబాబు ప్రభుత్వం 2017 డిసెంబర్ రెండో తేదీన అసెంబ్లీలో తీర్మానం చేయగా వైసిపి, బిజెపి మద్దతిచ్చాయని, నేడు వైసిపి ప్రభుత్వం ఓట్లు కోసమే అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మడకం ఏసుబాబు, కమిటీ సభ్యులు కె.ప్రకాష్, వెంకట్రావు, నాగు, మంగరాజు, నాగేంద్రబాబు, కిరణ్ ఉన్నారు.

బుట్టాయగూడెం : బోయ, వాల్మీకులను గిరిజన జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం ఏలూరు జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక బస్‌షెల్టర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. గిరిజనులకు అన్యాయం చేసే అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలని, బోయ, వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చరాదంటూ, గిరిజన వ్యతిరేక విధానాలు వీడాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సిఎం జగన్ దిష్టి బొమ్మను దహనం చేశారు. గిరిజన సంఘం మండల అధ్యక్షులు కారం భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ ఏడుగురు ఎంఎల్ఎలను, ఒక ఎంపీ స్థానాలు గెలిపించి బ్రహ్మరథం పట్టిన గిరిజనుల పట్ల జగన్‌కు ఎలాంటి గౌరవమూ లేకపోవడం బాధాకరమన్నారు. గిరిజన తెగలను అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం మూలిగే నక్కపై తాటి పండు పడినట్లు అభివృద్ధి చెందిన బోయ, వాల్మీకులను కలపడం దుర్మార్గమన్నారు. రాజకీయ లబ్ధి కోసమే వారిని ఎస్‌టి జాబితాలో చేర్చాలని అసెంబ్లీ తీర్మానం చేసి గిరిజనలకు తీరని అన్యాయం చేశారన్నారు. రాయలసీమలోని 40 లక్షలు జనాభా కలిగిన బోయ, వాల్మీకులను నాన్‌షెడ్యూల్డ్ ప్రాంతంలో నివసిస్తూ బిసి-ఎ జాబితాలో ఉన్నారని, వారికి ఎలాంటి ప్రత్యేక భాషా, ఆచారాలు, సాంప్రదాయలు లేవని మిగత అభివృద్ధి చెందిన కులాల వారితో విద్య, వైద్య, ఉపాధిలో ముందున్నారని తెలిపారు. డాక్టర్ బిఎన్ లోకూరు కమిషన్ ప్రకారం బోయ, వాల్మీకులను గిరిజన జాబితాలో చేర్చేందుకు ఎలాంటి అర్హత లేదని అయన స్పష్టం చేశారు. ఎస్‌టి జాబితాలో చేర్చరాదని గిరిజన ఆదివాసీ ప్రజాసంఘాల వినతులు స్వీకరించిన ఏకసభ్య కమిషన్ జవాబుదారీ లేకుండా ఏకపక్షంగా ఎలా తీర్మానం చేశారని ప్రశ్నించారు. ఏకసభ్య కమిషన్ శామ్యూల్ ఆనంద్ కుమార్ వారి నివేదికను బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు తామ ముత్యాలమ్మ, మొడియం నాగమణి, మడకం గంగరాజు, ఆదివాసీ కొండరెడ్ల సంఘం జిల్లా అధ్యక్షులు పట్ల రమేష్ కుమార్‌రెడ్డి, సరియం దుర్గ, జయలక్ష్మి, భువనేశ్వరి పాల్గొన్నారు.



బుట్టాయగూడెం..

వేలేరుపాడులో..

బిజెపివి స్వార్థపూరిత రాజకీయాలు

ప్రజాశక్తి - పోలవరం

దేశ ఐక్యతను దెబ్బతీస్తూ, మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజకీయ లబ్ధిపొందాలని స్వార్థపూరితంగా వ్యవహరిస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. మండలంలోని పార్టీ ఇటుకలకోట గ్రామ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో తొలుత భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రవి మాట్లాడుతూ దేశ రక్షణ, ఐక్యత కోసం ఎందరో మహానుభావులు ప్రాణాలు అర్పించారన్నారు. నేడు దేశంలో మతోన్మాదం రాజ్యమేలుతుందని, కులాల ఐక్యతను దెబ్బ తీసేలా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ వ్యవహరిస్తున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద్వ వైఖరితో వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ప్రాజెక్ట్ నిర్మాణం గురించి మాత్రమే మాట్లాడుతున్న నేతలు, దీనివల్ల నిర్వాసితులవుతున్న లక్షా పదివేల కుటుంబాల గురించి ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం, ప్రాజెక్టుల నిర్మాణ చట్ట ప్రకారం ప్రాజెక్టు నిర్వాసితులకు పునరావాసం పూర్తి చేసిన తర్వాతే ప్రాజెక్టు నిర్మాణం చేయాల్సి ఉంది. పునరావాసం పూర్తిగా చేయకుండానే వారిని పునరావాస గ్రామాలకు పంపడం, కనీసం శ్మశానాల సౌకర్యం లేక చనిపోయిన వారిని రోజుల తరబడి ఇంట్లో పెట్టుకునే పరిస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెచ్చాయన్నారు. పునరావాసం పూర్తి చేసి తర్వాతే ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి గుండెల్లి వెంకట్రావు, నాయకులు బొరగం భూచందర్రావు, మిడియం గంగాదేవి, తామా బాలరాజు పాల్గొన్నారు.

బాపనయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

బాపనయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

ప్రజాశక్తి - ఏలూరు

జమిందారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడి పేదలకు భూమి సాధించిపెట్టిన మహానేత నేత గుంటూరు బాపనయ్య అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ అన్నారు. బాపనయ్య 45వ వర్ధంతి సభ వ్యకాస ఆధ్వర్యంలో ఏలూరులో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపనయ్య చిత్రపటానికి రవి, శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దివిసీమ ఉప్పెన వంటి విపత్కర పరిస్థితుల్లో పేదలందరికీ అండగా ఉండి, వైద్యం, ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. మూడుసార్లు ఎంఎల్ఎగా, ఓసారి ఎంఎల్‌సిగా పనిచేసినప్పటికీ ఆయన జీవితం నిరుపేదగానే సాగిందన్నారు. చాలా మందికి పదవి అలంకారమైతే, పదవికే ఆయన అలంకారం తెచ్చారని పేర్కొన్నారు. నీతికి, నిజాయితీకి, ప్రజాసేవకు మారుపేరు బాపనయ్య అని కొనియాడారు. దివి తాలూకాలో చల్లపల్లి నారాయణరావుతో కలిసి ఆయన వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. 1941లో వెంట్రప్రగడలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా ప్రథమ మహాసభలో ఆయన కార్యదర్శిగా ఎన్నికయ్యారని, 1942 నుంచి చల్లపల్లి జమీందారుకు వ్యతిరేకంగా మంగళాపురంలో ముదిరాజులకే బంజరు చెందేలా సాగిన పోరాటానికి సిహెచ్.రాజేశ్వరరావు, చల్లపల్లి నారాయణరావుతోపాటు నాయకత్వం వహించారని తెలిపారు. 1946లో 17 వేల ఎకరాల చల్లపల్లి జమీందారీ భూముల్లో 'గట్ల ఉద్యమానికి' కృషి చేశారన్నారు. 1947లో రాష్ట్రవ్యాప్తంగా పాలేర్ల జీతాల పెంపుదలకూ, పని గంటల తగ్గింపు కోసం జరిగిన పోరాటానికి ఆయన నాయకత్వం వహించారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం రాబోయే కాలంలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య పోరాటం మరింత పెరగాలని, భూస్వాముల విధానాలను తిప్పికొట్టి పేదలకు భూమి పంచేలా కృషి చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, ప్రజాసంఘాల నాయకులు పి.కిషోర్, గుడిపాటి నరసింహారావు, వి.సాయిబాబు, బి.జగన్నాథరావు, ఎ.శ్యామలారాణి, టి.సత్యనారాయణ, జె.గోపి పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

గుండె నిండా మమతానురాగాలు నింపుకొని,
మంచిని మానవత్వాన్ని అందరికీ పంచి,
ఎవరి మనస్సుకు కష్టం కలిగించకుండా
మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మీరు...
మా మధ్య లేరన్న నిజాన్ని జీర్ణించుకోలేకున్నాము.
మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని
సదా ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో...



కీ॥శే॥ బొబ్బిలి కొండలరావు గారు
జననం: 16-09-1935
మరణం: 14-03-2023

భార్య: బొబ్బిలి ప్రమీల
కుమారుడు: వెంకటప్పయ్య
కోడలు: లలిత కుమారి
అల్లుడు: డా॥ అంకిరెడ్డి వీరయ్య
కుమార్తె: విమల
మరియు మనుమలు, మనుమరాళ్లు

పెద్దకార్యం: ది. 26-03-2023వ తేదీ కృష్ణా విలాస్ కళావేదిక, విజయవాడ రోడ్, రాజీవ్ సర్కిల్ దగ్గర, నూజివీడు, ఏలూరు జిల్లా.



సంస్మరణ సభలో మాట్లాడుతున్న వక్తలు

వెంకటరమణ మృతి తీరని లోటు

ప్రజాశక్తి - ఏలూరు

కెల్లా వెంకటరమణ మృతి వడ్రం పనివాళ్ల ఉద్యమానికి, చేతి వృత్తిదారుల ఉద్యమానికి తీరని లోటని వడ్రం పనివాళ్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మారెడ్డిపూడి వీరభద్రాచారి, రాష్ట్ర అధ్యక్షులు కన్నప్రసాద్, చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు, ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు తెలిపారు. వడ్రం పనివాళ్ల సంఘం ఏలూరు నగర అధ్యక్షులు, కీర్తిశేషులు కెల్లా వెంకటరమణ సంస్మరణ సభ శనివారం స్థానిక సత్రంపాడు నెహ్రూ కాలనీలో వారి స్వగృహంలో జరిగింది. తొలుత సంఘాల నాయకులు, బంధువులు, స్నేహితులు వెంకటరమణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వడ్రం పనివాళ్ల సంఘం ఏలూరు నగర కార్యదర్శి కె.శివకుమార్ అధ్యక్షతన సంస్మరణ సభ నిర్వహించారు. జివిఎల్.నరసింహారావు మాట్లాడుతూ కెల్లా వెంకటరమణ తన సొంత పనికన్నా సంఘం పని కోసం ఎక్కువ సమయాన్ని కేటాయించేవారన్నారు. వివాదాస్పదంలో ఉన్న ఆఫీస్ స్థలాన్ని కోర్టులో పోరాడి సాధించారన్నారు. ఆదిశేషు మాట్లాడుతూ చేతి వృత్తిదారుల ఉద్యమానికి వెంకటరమణ చాలా తోడ్పడ్డారన్నారు. వారి మృతి చేతి వృత్తిదారుల ఉద్యమానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో వడ్రం పనివాళ్ల సంఘం నాయకులు హరి సత్యనారాయణ, కోశాధికారి తాటకోటి సూర్యప్రకాష్, మానేపల్లి నాగేశ్వరరావు, కెల్లా దుర్గాప్రసాద్, వడ్రం పనివాళ్లు, ఇతర చేతి వృత్తిదారులు పాల్గొన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళాలు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిత్యాన్నదాన ట్రస్టుకు తణుకు పైడిపర్రు గ్రామ వాస్తవ్యులు కొత్తపల్లి మురళీమోహన్‌రావు రూ.1,01,116, ఉయ్యూరు వాస్తవ్యులు మంటాడ నాంచారయ్య రూ.లక్ష అందించారు. ఈ మేరకు చెక్కులను దేవస్థానం ఎఇఒ మెట్టపల్లి దుర్గారావుకు అందించారు. అనంతరం దాత కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం వారు అన్నదాన బాండ్ పేపర్ అందించారు.

హైస్కూల్‌కు వంటపాత్ర వితరణ

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

మండలంలోని గొల్లపల్లి శ్రీ అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పాఠశాల పూర్వ విద్యార్థి ఆకుల చంద్రశేఖర్ బాబు రూ.ఆరు వేల విలువైన వంట పాత్రలను పాఠశాల ప్రధానోపాధ్యాయిని పొట్లూరి రాధికారాణికి శనివారం అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయునితో పాటు ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్ర, పద్మ, మల్లీశ్వరి, శివ నాగమణి, కృష్ణవేణి పాల్గొన్నారు.

నానో టెక్నాలజీతో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి - ఉంగుటూరు



మాట్లాడుతున్న వక్తలు

నారాయణపురం శ్రీ అరవింద కళాయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నానో టెక్నాలజీ పరిచయం అంశంపై అతిథి ఉపన్యాసం శనివారం వర్చువల్ క్లాస్ రూమ్‌లో సభ నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టికె.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఆధునిక అనేక పరిశోధనలకు పునాది నానో శాస్త్రం అని, ఈ శాస్త్ర అధ్యయనం మూలంగా ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. ముఖ్య వక్తగా విచ్చేసిన హైదరాబాద్ జెఎన్‌టియు ఆచార్యులు నానో శాస్త్ర విభాగ అధ్యక్షులు డైరెక్టర్ ఆఫ్ ఇవాల్యూయేషన్స్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నానో శాస్త్రంలో మౌలిక అంశాలు, నూతన పరిశోధనలు, నానో శాస్త్రం మూలంగా వికసించిన విప్లవాత్మకమైన మార్పులను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గీతం విశ్వవిద్యాలయ పరిశోధకులు చెబ్రోలు ప్రసాద్, భౌతిక శాస్త్ర అధ్యాపకులు బి.వెంకటేశులు రెడ్డి, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ కొండా రవి పాల్గొన్నారు.

జెఎన్‌టియు సెంట్రల్ జోన్ క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - దెందులూరు

కాకినాడ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జెఎన్‌టియు అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల పురుషుల సెంట్రల్ జోన్ క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభించారు. మండలంలోని వేగవరం హేలాపురి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో ఈ పోటీలను జెఎన్‌టియు కాకినాడ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ కె.శ్యాంకుమార్ ప్రారంభించారు. పది రోజుల పాటు నిర్వహించనున్న ఈ పోటీల్లో జెఎన్‌టియు అనుబంధ కళాశాలల నుండి 64 జట్లు పాల్గొంటున్నాయని శ్యాంకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నతానియేల్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాసరాజు, జెఎన్‌టియు అనుబంధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి, డిఎస్‌డిఒ శ్రీనివాసరావు, హిట్స్ ప్రిన్సిపల్ డాక్టర్ రాధాకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కరుణానిధి పాల్గొన్నారు.

అందరూ ఎర్త్ అవర్‌ను పాటించాలి

ప్రజాశక్తి - ఏలూరు

మండలంలోని 14వార్డులోని పోణంగిలో ఎర్త్‌అవర్ కార్యక్రమాన్ని ఏలూరు స్మార్ట్ సిటీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా లయన్స్ నాయకులు లేళ్ల వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడారు. వరల్డ్ వైడ్ లైఫ్ ఫండ్ ప్రారంభించిన ఎర్త్ అవర్‌ను ప్రతి ఏటా మార్చిలో చివరి శనివారం పాటిస్తున్నారని చెప్పారు. వివిధ కాలుష్యాల వల్ల భూమికి తీవ్రంగా నష్టం కలుగుతుందని, దాని పరిరక్షణకు అందరం కృషి చేయాలని, జూట్ సంచుల వాడాలని కోరారు. లయన్స్ జిల్లా ఛైర్మన్ విజిఎంవిఆర్.కృష్ణారావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజలు, వ్యాపారులు విద్యుత్ పరికరాలను రాత్రి 8.30గంటల నుంచి 9.30 గంటల వరకు ఒక గంట పాటు స్విచ్ ఆఫ్ చేయాలన్నారు. అనంతరం అధ్యక్షులు బి.అబ్రహాంలింకన్ స్థానిక పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి భవాని, ద్వితీయ బహుమతి తెల్ల జశ్వంత్, తృతీయ బహుమతి గణికెట్టి గాయత్రిలకు అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, కోశాధికారి షేక్ ముస్తఫా అలీ, ప్రధానోపాధ్యాయులు కె.రాంబాబు, ఉపాధ్యాయులు కె.దేవీప్రసాద్, జిజి.స్టీవెన్, గోపాల్ గణేష్, సంతోషం, కృష్ణవేణి పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

చిన్నారులకు, గర్భిణులకు చిరుధాన్యాలతో కూడిన పోషక పదార్థాలు అందించడంతో ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఒ బ్యూలా తెలిపారు. మండలంలోని పంగిడిగూడెం ఎంపిపి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ - పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచి కె.వెంకటేశ్వరావు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పోషక పదార్థాలను సద్వినియోగం చేసుకుని చిన్నారులు, గర్భిణులు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ కె.లక్ష్మి, ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసూన, అంగన్‌వాడీ సిబ్బంది శోభ, విమల, సునీత, సుబ్బమ్మ, ఆశావర్కర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

తిరుమలకు 12 టన్నుల కూరగాయలు

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని ఎంపిపి మేకా వెంకట అప్పారావు కూరగాయలతో లారీని శనివారం పంపించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలోని దేవరగుంటకు చెందిన రైతులు 67 బస్తాల మామిడికాయలతో కలిపి 12 టన్నుల కూరగాయలను దేవస్థానానికి పంపడం అభినందనీయమన్నారు. వైసిపి నాయకులు, ఎంపిటిసి ఆరేపల్లి శిరీష, నక్క సత్యనారాయణ, రఘు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

పోలవరం : విద్యార్థులు బాల్యం నుంచి పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని గూటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవన్ అన్నారు. పాఠశాల విద్యార్థిని పొడుం ప్రజ్ఞ జాతీయ ఉపకార వేతనానికి ఎంపికైందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజ్ఞను, తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయులు హనుమంతరావును, సత్తిబాబును, మహబూబ్ శర్మను, సుబ్బారావును, సుభాషిణిని, నాగమణిని అభినందించారు.

మదర్ థెరిస్సా బ్లడ్ బ్యాంక్ సేవలు ఆదర్శం

ప్రజాశక్తి - ముదినేపల్లి

రాష్ట్రంలోని అత్యధిక మందికి రక్తదానం చేసిన సంస్థల్లో ముదినేపల్లిలోని మదర్ థెరిస్సా బ్లడ్ బ్యాంక్ ఆదర్శంగా నిలుస్తుందని బ్లడ్ బ్యాంక్ వ్యవస్థాపకులు, కృష్ణాజిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి వేల్పూరి నానాజీ అన్నారు. శనివారం ఆయన ముదినేపల్లిలో మాట్లాడుతూ ఈ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఇప్పటి వరకూ పది వేల మందికి పైగా వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులకు రక్తదానం చేశామన్నారు. ప్రతీవ్యక్తి ఆపదలో ఉన్నవారికి అవకాశం ఉన్నంత వరకూ రక్తదానం చేసి ప్రాణపాయ స్థితిలో ఉన్న వారికి అండగా నిలబడాలన్నారు. అలా రక్తదానం చేసి నిలబడిన వారిలో ఎ.ఫణికుమార్ ముందువరసలో ఉన్నారని తెలిపారు. అలాగే ప్రతిఒక్కరూ సేవాభావాన్ని అలవర్చుకుని సమాజంలో మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా 27సార్లు రక్తదానం చేసిన ఫణికుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

ఎస్‌సిలుగా గుర్తించడం పట్ల హర్షం

ప్రజాశక్తి - ఆగిరిపల్లి



మాట్లాడుతున్న ఐక్యవేదిక నాయకులు

దళిత క్రైస్తవులను ఎస్‌సిలుగా గుర్తించాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం అభినందనీయమని మాదిగల ఐక్యవేదిక మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ పోరాటసమితి రాష్ట్ర ఇన్‌ఛార్జి కంబాల ప్రదీప్, దళిత, గిరిజన, బహుజన హక్కుల దండోరా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కలపాల సురేష్‌బాబు, మల్లంపల్లి రవిశేఖర్, కె.బాబూరావు, జి.డెన్నిరాజ్, కె.రాంబాబు, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అటవీ శాఖ అధికారి రవీంద్రధామ

అటవీ సంరక్షణపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

అటవీ సంరక్షణ, విస్తరణపై అటవీ శాఖ రేంజ్ అధికారులు దృష్టి సారించాలని జిల్లా అటవీ శాఖ అధికారి రవీంద్రధామ సూచించారు. శనివారం స్థానిక అటవీ శాఖ సబ్ డిఎఫ్‌ఒ కార్యాలయంలో పోలవరం, కన్నాపురం, జంగారెడ్డిగూడెం, కుక్కునూరు, అమరవరం ఫారెస్ట్ రేంజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ సంరక్షణ, విస్తరణ నేపథ్యంలో అధికారులు చేపడుతున్న చర్యలను ప్రస్తావించారు. నర్సరీల నిర్వహణ, ప్లాంటేషన్ అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సబ్ డిఎఫ్‌ఒ సౌజన్య, అటవీ శాఖ రేంజ్ అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి తాడేపల్లిగూడెం వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 361/2022

బిట్వీన్:
అద్దేపల్లి రామసుబ్బారావు వగైరాలు ...వాదులు
మరియు
భీముని వెంకటరమణ వగైరాలు ...ప్రతివాదులు

టు:
డి-3: భీముని వెంకటరామ సుబ్బారావు, తండ్రి: లేటు అప్పారావు, R/o. కూకట్‌పల్లి, హైదరాబాదు, తెలంగాణ రాష్ట్రం.
డి-9: పంతం సూర్య చంద్ర ప్రభావతి, భర్త: రామకృష్ణ, R/o. శ్యామలానగర్, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా.
డి-13: ముత్యాల గంగారత్నం, భర్త: వెంకట సత్యనారాయణ, R/o. ప్లాటు నెం. జె.ఎఫ్.302, ఇట్టిన నీల అపార్టుమెంటు, అందాపురం, ఎలక్ట్రానిక్ సిటీ పోస్ట్, బెంగళూరు, కర్ణాటక రాష్ట్రం.
డి-14: కరణం రుక్మిణి, భర్త: పెంటారావు, మావుళ్ళమ్మగుడి దగ్గర, భీమవరం, ప॥గో॥జిల్లా.

పై తెల్పిన దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమనులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ముఖముగా మీకు సమను అమలుకు ఆర్డరు అయి ఉన్నది. కావున వాయిదా తేదీ ది. **04-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కాని, ప్లీడరు గారి ద్వారా కాని హాజరవగలరు.** లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

జి.వి.నాగేశ్వరరావు,
జి.లక్ష్మయ్య,
న్యాయవాదులు, ఏలూరు.

అక్రమ నిర్మాణం తొలగింపు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న మున్సిపల్ సిబ్బంది

పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవన నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు తొలగించారు. శనివారం స్థానిక కేసుపల్లి వారి వీధిలో నిబంధనలు మీరి భవనంపై నిర్మిస్తున్న షెడ్డును మున్సిపల్ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక అధికారి జగదీశ్వరరావు మాట్లాడుతూ చెబ్రోలు అంజనారావు నిర్మిస్తున్న భవనానికి జీప్లస్-2 అనుమతులు మాత్రమే ఉన్నాయని తెలిపారు. రెండేళ్లుగా నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్మాణం కొనసాగిస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్, భవనంపై షెడ్ నిర్మాణం జరుగుతుందని తెలిసి అడ్డుకున్నామన్నారు. గతంలో ఒకసారి భవనంపై నిర్మించిన రేకుల షెడ్డు తొలగించామని గుర్తు చేశారు. అయినప్పటికీ మళ్లీ అదేవిధంగా షెడ్డు నిర్మించడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బందితో తొలగించి సంబంధిత ఐరన్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టణంలో ఇళ్ల, వ్యాపార నిర్మాణాలు చేపట్టే వారు తప్పనిసరిగా మున్సిపల్ నిబంధనల ప్రకారం అనుమతులు పొందాలని సూచించారు.

In The Court Of The 15th Addl. District Judge :: Nuzvid
A.S.No. 14/2020

Naidu Koteswara Rao, S/o. Seetharamaiah, Hindu, 64 Years, Cultivation and Resident of Kothapet, Maseedu Veedhi, Nuzvid-521201.
...Appellant

Vs

Naidu Venkateswara Rao, S/o. Seethaaramaiah, Hindu, Hindu, 52 Years, Cultivation and resident of Kothapet, Maseedu Veedhi, Nuzvid-521201.
...Respondent No.1

NOTICE

Please take nootice that the above said matter is posted to **19-06-2023 at 10:30 A.M. hours before the Hon'ble Court for the appearance** of above named defendant either in person or through their counsel to submit answer to the clai of plaintiff. If you fail to appear as said the matter would be decided in your absence as per law.

K.V.K.VIKRAM KUMAR
Advocate for Appellants,
Nuzvid.

ప్లాట్లు ఏర్పాటు చేస్తున్న అధికారులు

జగనన్న ఇళ్ల స్థలాల పంపిణీకి చర్యలు

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురంలో జగనన్న ఇళ్ల స్థలాలను లబ్ధిదారులకు పంపిణీని అధికారులు చేపట్టారు. ఇటీవల రూ.68 లక్షలతో 2.79 ఎకరాల్లో మెరక పనులు పూర్తి చేశారు. అందులో 104 ప్లాట్లు విభజించి రాళ్ల పాతే కార్యక్రమం శనివారం నుంచి ప్రారంభించామని పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, విఆర్‌ఒ రమేష్ తెలిపారు. లబ్ధిదారులకు స్థలాలు కేటాయించి వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు చెప్పారు.

'రాహుల్ గాంధీపై తప్పుడు కేసులు సరికావు'

ప్రజాశక్తి - కైకలూరు

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై బిజెపి తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురి చేయడం సరికాదని పలువురు కాంగ్రెస్ నేతలు అన్నారు. ఈ మేరకు స్థానిక తాలూకు సెంటర్‌లో శనివారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ లోక్ సభ నుంచి అనార్హత వేటు వేయడం సరికాదన్నారు. ఈ ఆందోళనలో మండల అధ్యక్షుడు కట్టా నాగరాజు గౌడ్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి మంగినేని బాబ్జి, మండవల్లి మండల అధ్యక్షుడు సోము కాశీ విశ్వనాథ్, కలిదిండి మండల అధ్యక్షులు కేశిరెడ్డి శివరామకృష్ణ, ఎస్‌సి సెల్ అధ్యక్షులు మద్దిరాల సంజీవరావు పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) .....విశ్వాసానికి మరోపేరు

సర్కిల్ శాస్త్రా సెంటర్
27-33-40, మొదటి అంతస్థు, గూడవల్లి వారి వీధి, బీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.
ఫోన్ : 0866-2571633, 2571634, ఇ-మెయిల్ : cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జీలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారి / సెక్యూర్డు క్రెడిటార్ స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : మెస్సర్స్ సాయి వైష్ణవి ట్రేడింగ్స్, మేనేజింగ్ పార్టనర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు : శ్రీ భవనం చంద్రశేఖర్ రెడ్డి, పార్టనర్ : శ్రీమతి దాకారపు పార్వతి, (ఖాతా నెం.4242008700001107 & 424200IL0000036) **హామీదారు :** శ్రీ భవనం చంద్రశేఖర్ రెడ్డి, శ్రీమతి దాకారపు పార్వతి, శ్రీమతి నిమ్మగడ్డ భూలక్ష్మి, శ్రీ నలకుర్తి ఇమ్మానుయేల్ బాబు, శ్రీ ఇవటూరి జయరామ్, శ్రీమల్పూరి శ్రీనివాస్, శ్రీమతి మల్పూరి రాజేశ్వరి, శ్రీమతి కట్టా స్వరాజ్యం బ్రాంచ్ ఆఫీస్ : శ్రీనగర్ కాలనీ - 424200

డిమాండ్ నోటీసు తేది : 29-09-2021 ప్రకారం తేది.08-06-2021 (ఎన్‌పిఎ తేది) నాటికి బకాయి రూ.5,36,10,724.51 పై. (అక్షరాల ఐదు కోట్ల ముప్పై ఆరు లక్షల పది వేల ఏడు వందల ఇరవై నాలుగు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే) మరియు **తేది.01-06-2021** నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). **లాంఛనాత్మక స్వాధీనతా తేది : 07.12.2021**

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 10.04.2023, సాయంత్రం 4 గం॥ల లోపు	బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-

ఇ-వేలం తేది, సమయం 11-04-2023 ఉ॥ గం॥ 11.00 నుండి మ॥ గం॥ 2.00 వరకు

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని/తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర రూ.	బయానా (ఇఎమ్‌డి)
శ్రీ మల్పూరి శ్రీనివాస్ మరియు శ్రీమతి మల్పూరి రాజేశ్వరి గార్ల పేరున గల ఆస్తి : **ఐటమ్ నెం.1 :** ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, నూజివీడు, ద్వారకా రోడ్, రెవెన్యూ వార్డు నెం. 25, ఆర్.యస్.నెం.450/1, ప్రస్తుత సబ్-డివిజన్ ఆర్.యస్.నెం.450/6 లోని సమీప డి.నెం.25-117, క్రొత్త డి.నెం.25-229/1 వద్ద 3767.80 చ.గ.లు మొత్తం విస్తీర్ణంలో 52.95 చ.గ.లకు సమానమైన 44.22 చ.మీ.లు విస్తీర్ణం గాగల అవిభాజ్యపు మరియు అనిర్దేశపు ఉమ్మడిగా ఏర్పడిన ఆస్తికను **హద్దులు : తూర్పు :** శ్రీ మాదినేని నరసింహారావు గారిచే అమ్మబడిన ఆస్తి, **దక్షిణం :** 30.00 అ.లు వెడల్పు మున్సిపల్ రోడ్డు కొరకు కొంతమేర మరియు ఇంతియాజ్ బేగం గారి ఆస్తి కొంతమేర, **పడమర :** యన్.యస్.పి.యొక్క ఆస్తి, **ఉత్తరం :** శ్రీ యనమదల వెంకట నరసింహారావు గారి ఆస్తి. **ఐటమ్ నెం.2 :** ఐటమ్‌నెం.1లో తెలిపిన 3767.80 చ.గ.లు విస్తీర్ణంలో గంధర్వ అపార్ట్‌మెంట్స్ అనుపేరు తో నిర్మించిన నిర్మాణము నందు బి-బ్లాకు, 3వ అంతస్థులో, 1025 చ.అ.లు ప్లింత్ ఏరియా మరియు కామన్ ఏరియాతో కలిపి స్టిల్ట్ ఫ్లోర్ నందు కేటాయించిన పార్కింగ్ ఏరియాతో గల అన్ని యాజిమెంటరీ హక్కులతో సహా ఉన్న నివాసిత ఫ్లాటు నెం.409 అమ్మకపు దస్తావేజు నెం.8692/2014, తేది.21-11-2014 ప్రకారం యావత్తు ఆస్తికను **హద్దులు : తూర్పు :** కారిడార్, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఒపెన్ టు స్కై, లిఫ్ట్ & ఫ్లాటు నెం.410, **ఉత్తరం :** శ్రీ యనమదల వెంకట నరసింహారావు గారి ఆస్తి.	రూ. 23.70 లక్షలు	రూ. 2.37 లక్షలు
శ్రీమతి కట్టా స్వరాజ్యం గారి పేరున డాక్యుమెంట్ నెం.608/1985, తేది.09-04-1985 ప్రకారం గల ఆస్తి : ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, కంచికచర్ల మండలం, అసెస్‌మెంట్ నెం.5372, ప్రస్తుత సబ్-డివిజన్ ఆర్.యస్.నెం.514/1, డి.నెం.13-264 వద్ద డి.నెం.514/1 లోని ఎ.0.06-3/4 సెంట్లు నివాసిత ఆస్తిగా ఏర్పడిన దానికి సమానమైన 326.70 చ.గ.లు విస్తీర్ణము గల స్థలములో ఉన్న ఆర్‌సిసి రెసిడెన్షియల్ భవనము యావదాస్తికను **హద్దులు : తూర్పు :** శ్రీ దొడ్డపనేని గారి భూమి, **దక్షిణం :** నాగార్జున సాగర్ కెనాల్, **పడమర :** 24.00 అ.లు కాలనీ రోడ్డు, **ఉత్తరం :** ఇతరుల ఆస్తి.	రూ. 31.40 లక్షలు	రూ. 3.14 లక్షలు
శ్రీ ఇవటూరి జయరామ్ గారి పేరున డాక్యుమెంట్ నెం.5675/2013, తేది.24-12-2013 ప్రకారం గల ఆస్తి : ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, బొమ్ములూరు గ్రామ పంచాయితీ, గంగాధరపురం గ్రామం, ఆర్.యస్.నెం.5/3 లోని ప్లాటు నెం.10 (తూర్పు భాగము) నందు 157.75 (135.90 చ.మీ.లు) విస్తీర్ణం నివాసిత ఆస్తిగా ఏర్పడిన స్థలము నందలి డి.నెం.4-11-4ఎ తో గల క్రింద మరియు మొదటి అంతస్థులతో కూడిన ఆర్‌సిసి రెసిడెన్షియల్ భవనముగా గల యావదాస్తికను **హద్దులు : తూర్పు :** 24.00 అ.లు వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాటు నెం.11, **పడమర :** శ్రీమతి త్రిపురనేని లక్ష్మి గారి యొక్క ఆస్తి, **ఉత్తరం :** ప్లాటు నెం.9.	రూ. 32.00 లక్షలు	రూ. 3.20 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు :
1. **సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తెలిపిన తదుపరి నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.**
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరములమేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ **http://www.mstcecommerce.com** ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.11-04-2023, ఉదయం గం.11-00 ల నుండి మధ్యాహ్నం గం.2-00 ల వరకు** నిర్వహించెదరు.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి **https://www.ibapi.in** , **https://eprocure.gov.in/epublish/app**, **http://www.mstcecommerce.com/** , **www.pnbindia.in** వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 24-03-2023
ప్రదేశం : విజయవాడ
సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
సం/-అధీకృత అధికారి,
పంజాబ్ నేషనల్ బ్యాంక్

గ్రామ పంచాయతీ కార్యాలయము - చెరుకుమిల్లి
రి.క.నెం. 03/2023 **టెండరు నోటీసు** తేది. 25-03-2023

పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు మండలం, చెరుకుమిల్లి గ్రామ పంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది.01-04-2023 నుండి ది.31-03-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈ క్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నది. సదరు టెండర్లను ది.27-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11:00 గంటల వరకు స్వీకరించబడి, అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు టెండరు దారుల సమక్షంలో తెరవబడును. గాన ఆసక్తి గల వారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కింటికి రూ.50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	వివరములు	ధరావత్తు
1	పారిశుధ్య పనులు నిర్వహణకు 2 పోస్టులు	రూ.50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ.50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి 1 పోస్టు	రూ.50/-లు

నోట్: గ్రామ పంచాయతీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.
సం/- **వి.ప్రభావతి,** పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, చెరుకుమిల్లి, ఆకివీడు మండలం, ప॥గో॥జిల్లా.

గ్రామ పంచాయతీ కార్యాలయము - మందపాడు
రి.క.నెం. /2023 **టెండరు నోటీసు** తేది. 25-03-2023

పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు మండలం, మందపాడు గ్రామ పంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది.01-04-2023 నుండి ది.31-03-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈ క్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నది. సదరు టెండర్లను ది.27-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11:00 గంటల వరకు స్వీకరించబడి, అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు టెండరు దారుల సమక్షంలో తెరవబడును. గాన ఆసక్తి గల వారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కింటికి రూ.50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	వివరములు	ధరావత్తు
1	పారిశుధ్య పనులు నిర్వహణకు 1 పోస్టులు	రూ.50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 1 పోస్టులు	రూ.50/-లు
3	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ.50/-లు
4	పారిశుధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ.50/-లు
5	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ.50/-లు

నోట్: గ్రామ పంచాయతీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.
సం/- **శ్రీమతి జి.లలిత కుమారి,** పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, మందపాడు, ఆకివీడు మండలం, ప॥గో॥జిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయము - అజ్జమూరు
టెండరు నోటీసు
రి.క. నెం. /2023 తేది.25-03-2023

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, అజ్జమూరు గ్రామపంచాయితీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది. 01-4-2023 నుండి 31-3-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈక్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 27-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 12.00 గంటలకు టెండరుదారులు సమక్షంలో తెరువబడును. గాన ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కంటికి రూ. 50/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిరన్వహణకు 2 పోస్టులు	రూ. 50/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ. 50/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి పోస్టు 1	రూ. 50/-లు
4	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 50/-లు
5	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు పోస్టు	రూ. 50/-లు
6	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8	స్టేషనరీ సామానులు సప్లయ్	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.
సం/- **జి.వి.దుర్గారావు,** పంచాయితీ కార్యదర్శి
అజ్జమూరు, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయము - అయిభీమవరం
రి.క.నెం. /2023 **టెండరు నోటీసు** తేది. 25-03-2023

పశ్చిమ గోదావరి జిల్లా, ఆకివీడు మండలం, అయి భీమవరం గ్రామ పంచాయతీకి 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింది వివరించిన ప్రకారము ది.01-04-2023 నుండి ది.31-03-2024 సంవత్సరము వరకు పంచాయతీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లయి చేయుటకు ఈ క్రింది వివరించిన ప్రకారము టెండర్లు కోరబడుచున్నది. సదరు టెండర్లను ది.27-03-2023 సంవత్సరము తేదీన ఉదయం 11:00 గంటల వరకు స్వీకరించబడి, అదే రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు టెండరు దారుల సమక్షంలో తెరవబడును. గాన ఆసక్తి గల వారు సదరు టెండర్లు వేసుకుని పోస్టు ఒక్కింటికి రూ.100/-లు ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో పాల్గొనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	వివరములు	ధరావత్తు
1	పారిశుధ్య పనులు నిర్వహణకు 3 పోస్టులు	రూ.100/-లు
2	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ.100/-లు
3	వీధి లైట్లు రిపేరు చేయువానికి పోస్టు 1	రూ.100/-లు
4	వాటర్ వర్క్స్ సామాన్లు 1	రూ.100/-లు
5	పారిశుధ్య ప్రజారోగ్య సామాన్లు 1	రూ.100/-లు

నోట్: గ్రామ పంచాయతీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.
సం/- **వి.అచ్చారావు,** పంచాయతీ కార్యదర్శి,
గ్రామ పంచాయతీ, అయిభీమవరం, ఆకివీడు మండలం, ప॥గో॥జిల్లా.